**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : ఫిబ్రవరి 15, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె. ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: రిజిస్ట్రేషన్‌పై ఆధారపడ్డ వేలాది కుటుంబాల ఉపాధిని కాపాడాలని కోరుతూ..**

రాష్ట్ర ప్రభుత్వం ఇక మీదట రిజిస్ట్రేషన్‌లు అన్నీ ఆన్‌లైన్ విధానంలోనే చేస్తామని, దస్తావేజులు వ్రాసేవారి స్థానంలో మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అయితే ఈ పద్ధతి వల్ల రాష్ట్రంలో ఇప్పటివరకు రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా అనేకమందికి ఉపాధి అవకాశాలు కలిగాయి. రాష్ట్రంలో వేలాది కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ చర్యవల్ల తమ ఉపాధి పోతుందని వీరంతా ఆందోళన చెందుతున్నారు. వీరంతా ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనతో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యకలాపాలను స్థంభించాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దస్తావేజులు వ్రాస్తున్నవారితో సంప్రదింపులు జరపాలని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి